# నటి అనసూయకు రావి ఆకుపై కళాఖండం బహుకరణ

– లీఫ్ ఆర్టిస్ట్ శివకుమార్



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 26:** నారాయణఖేడ్ పట్టణానికి విచ్చేసిన ప్రముఖ సినీ నటి అనసూయ భరద్వాజ్‌కు వినూత్నమైన కళాఖండాన్ని స్థానిక లీఫ్ ఆర్టిస్ట్ జి. శివకుమార్ బహూకరించారు. రావి ఆకుపై అనసూయ భరద్వాజ్ చిత్రాన్ని అత్యంత సూక్ష్మంగా చెక్కి, అందమైన ఫ్రేమ్‌లో అమర్చి ఆమెకు అందజేశారు. శివకుమార్ తన సృజనాత్మక నైపుణ్యంతో రూపొందించిన ఈ లీఫ్ ఆర్ట్‌ను చూసిన అనసూయ ఆనందం వ్యక్తం చేస్తూ కళాకారుడి ప్రతిభను అభినందించారు.





శనివారం 27 జూన్ 2026

పేజీలు : 8


# అక్రమంగా ఇసుక, మొరం తరలింపు

**అందోల్**

సంగారెడ్డి జిల్లా అందోల్–జోగిపేట మున్సిపల్ పరిధిలోని 1141 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమంగా మొరం తరలిస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. ఈ సర్వేనంబర్‌లో కొన్ని రోజులుగా ఇష్టారీతిన తవ్వకాలు జరుపుతూ మట్టి, మొరం తరలిస్తున్నారు. శుక్రవారం స్థానిక కౌన్సిలర్ నాగరత్నంగౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు అక్కడికి వెళ్లి మొరం తవ్వుతున్న వ్యక్తులను ప్రశ్నించారు. అన్ని అనుమతులతో తవ్వుతున్నట్లు సమాదానం చెప్పారు. కానీ, అనుమతి పత్రాలు చూపమనడంతో నిర్లక్ష్యంగా మాట్లాడారు. - మిగతా5లో



# రేపే పల్స్ పోలియో

## నిండు ప్రాణానికి రెండు చుక్కలు

## పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 26 :** మెదక్ జిల్లాలో 75,496 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసేందుకు. 457 బూతులు మొబైల్ టీంలు , ట్రాన్సిస్ట్ టీమ్స్, 872 వ్యాక్సిన్ పర్యవేక్షణ వ్యాక్సిన్ పంపిణీకి ఏర్పాట్లు పూర్తి. 28న దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్నాయి. చిన్నారులు నిండు ప్రాణానికి రెండు పోలియో చుక్కలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి, పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయి. 0 నుండి 5 ఏళ్ల వయసు గల చిన్నారులు ఇలాంటి అనారోగ్య సమస్యలతో శతమతమవుతున్న విధిగా రెండు పోలియో చుక్కలు వేయించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది, ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు. ఈ నెల 28, 29, 30 తేదీలలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో వ్యాక్సిన్ ఇస్తామని జిల్లా నందుగల అన్ని గ్రామ పంచాయతీలలో అంగన్వాడీ కేంద్రాలలో, పాఠశాలలలో ఆదివారం రోజు పోలియో చుక్కలు వేస్తామన్నారు. సోమవారం మంగళవారం లలో ఇంటింటికి తిరిగి మిగతా పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకొని మీ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి

పటాన్‌చెరులో మహిళా కాంగ్రెస్ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కమలాక్షి

మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

సంస్థాగత బలోపేతంతో గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ విస్తరణకు పిలుపు



**పటాన్‌చెరు,(ప్రజాజ్యోతి)జూన్ 26**

మహిళల రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జాతీయ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమలాక్షి అన్నారు. మహిళలకు శాసనసభలు, పార్లమెంట్‌లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే మహిళా రిజర్వేషన్ - మిగతా3లో

# రైతుల గోడు వినని ప్రభుత్వం





**జొన్న కొనుగోళ్లు లేక రైతుల అవస్థలు..**
**జొన్న రైతులను ఆదుకోవాలి.**
**జొన్నల కొనుగోలు వెంటనే చేపట్టాలి.**
**సోమవారం లోగా కొనుగోళ్లు ప్రారంభించాలి.**
**లేదంటే కలెక్టరేట్ ముట్టడి..**
**పంట మార్పిడితో రైతులు నష్టపోయారు..**
**కేంద్రం--రాష్ట్రం నిందలాట.. రైతుకు అన్యాయం.**

**మెదక్ జూన్ 26 : ( ప్రజాజ్యోతి )** జొన్న రైతులను ఆదుకోవాలిసోమవారంలోగా కొనుగోళ్లు ప్రారంభించక పోతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. చేశారు.శుక్రవారం రామాయంపేట మార్కెట్ యార్డును బిఆర్ఎస్ నాయకులతో కలసి సందర్శించారు. రామాయంపేట మండలం దంతపల్లి, కాట్రియాల, పర్వతాపూర్ గ్రామాల్లో జొన్న సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు . జొన్న రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా మాట్లాడు తూ.నెల రోజులుగా మార్క్‌ఫెడ్ ద్వారా జొన్నల కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు విషయంలో కూడా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతోనే కొనుగోళ్లు ప్రారంభించారని గుర్తు చేశారు. అధికారుల సూచనల మేరకు పంట మార్పిడిలో భాగంగా రైతులు జొన్న సాగు చేశారని, ఇప్పుడు పంట చేతికొచ్చినా కొనుగోళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం తప్ప రైతులకు న్యాయం చేయడం లేదని మండిపడ్డారు.మార్పిడి ద్వారా నాలుగు లారీల జొన్నలను కొనుగోలు చేసి,మట్టిపెళ్లలు ఉన్నాయనే సాకుతో తిరస్కరించారని రైతులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మార్క్‌ఫెడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.సోమవారంలోగా జొన్నల కొనుగోలుపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రైతులతో కలిసి కలెక్టరేట్ వద్ద భారీ ఉద్యమం చేపడతామని పద్మా దేవేందర్ రెడ్డి హెచ్చరించారు.

## "అన్యాయంపై సమరశంఖం మొహర్రం.. ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం పీరీలు"

మొహర్రం త్యాగం, ధర్మం, సత్యం, మానవత్వానికి ప్రతీక





**అల్లాదుర్గం జూన్ 26 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలం లోని ఆయా గ్రామాలతో పాటు చిల్వర్ గ్రామంలో మొహర్రం పండుగను ఘనంగా జరుపుకున్నారు.మొహర్రం అంటే ఒక నెల పేరు కాదు... ఒక సిద్ధాంతం. శోకం కాదు... శక్తి. కన్నీళ్లు కాదు... కర్తవ్యం. అన్యాయం, అధర్మం, అసత్యం, నిరంకుశత్వంపై సత్యం, ధర్మం, న్యాయం, మానవత్వం సాధించిన మహా విజయానికి గుర్తుగా నిలిచిన త్యాగాల సమాహారమే మొహర్రం."అలీ... అలీ... యా హుస్సేన్..." అని నినదిస్తూ నిప్పుల గుండం తొక్కే వారిలో 50% పైగా హిందూ సోదరులే ఉంటారు. "మతం వేరైనా, భక్తి ఒక్కటే. నమ్మకం ఒక్కటే" అని వారు అంటారు. కులమతాలకు అతీతంగా తమ కోర్కెలు తీర్చమని వేడుకుంటారు.డప్పులు, తాషా, సన్నాయి వాయిద్యాలతో పీరీలను భుజాలపై మోస్తూ ఊరేగించే యువకుల్లో హిందూ–ముస్లిం భేదం ఉండదు. భుజం భుజం కలిపి, చెమట చెమట కలిపి "యా హుస్సేన్" అని ఒక్కటిగా నినదిస్తారు. ఆ దృశ్యం చూస్తే మతసామరస్యం అంటే ఏంటో అర్థమవుతుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కెర శశిధర్ రెడ్డి తో పాటు నాయకులు, యువతి యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి



-మొదటిపేజీ తరువాయి

బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం బాలాజీ గార్డెన్స్‌లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహిళా కాంగ్రెస్ ముఖ్య సమావేశానికి కమలాక్షి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇప్పటికే చట్టరూపం దాల్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయడం ద్వారా మహిళలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.రాజకీయ ల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంజలి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో విషాదం: పిడుగుపాటుకు యువకుడు మృతి, బాలుడికి గాయాలు



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామశీ లో ఒక్కసారిగా పిడుగు పడటంతో ఒకరు మృతి చెందగా, మరో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు.వెంకటాపూర్ గ్రామానికి చెందిన చింతకుంట అనిల్ ముదిరాజ్ (25) అనే యువకుడు గ్రామ శివారులో ఉన్న సమయంలో అకస్మాత్తుగా అతనిపై పిడుగు పడింది. పిడుగుపాటు ధాటికి అనిల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.?మృతుడు చింతకుంట అనిల్ ముదిరాజ్ వయస్సు 25 సంవత్సరాలు ?గాయపడిన వారు అనిల్ పక్కనే ఉన్న మరో బాలుడు ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు, గ్రామస్తులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది గాయపడిన బాలుడిని అత్యవసర చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడి మృతితో వెంకటాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. అనిల్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## నేడు డయల్ యువర్ మెదక్ ఎంపీ



**మెదక్ , జూన్ 26 ( ప్రజాజ్యోతి ):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మెదక్ పార్లమెంట్ నియోజకవ ర్గంలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని నేరుగా శనివారం ఎంపీ రఘునందన్ రావుకు చెప్పేలా డయల్ యువర్ మెదక్ ఎంపీ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. నేడు ఉదయం 10:00 నుంచి ఉదయం 11:00 గంటల వరకు 9494456789 నెంబర్ కు ఫోన్ చేసి మాట్లాడవచ్చునని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## ఘనంగా పీర్ల పండుగ వేడుకలు



**కౌడిపల్లి ప్రజాజ్యోతి, జూన్ 26:** కౌడిపల్లి మండలంలోని దేవులపల్లి గ్రామంలో పీర్ల పండుగ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని హిందూ, ముస్లిం సోదరులు సోదరభావంతో, ఐకమత్యంతో పాల్గొని పూజలను విజయవంతం చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించిన ఈ వేడుక గ్రామ ప్రజల ఐక్యత, పరస్పర గౌరవాన్ని ప్రతిబింబించింది. అన్ని వర్గాల ప్రజలు కలిసి ఆనందోత్సాహాల మధ్య పీర్ల పండుగను జరుపుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం ఎల్లప్పుడూ కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు.

# సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ ఫాం గెల కాసింది
# కోయడమే తరువాయి

## ఈ సంవత్సరం సెప్టెంబర్ నుంచి కోతకు సిద్ధం





జహీరాబాద్, జూన్ 26(ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 3500 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలను పెంచడం జరిగినది. ఈ సంవత్సరము సుమారుగా 3వేల ఎకరాలలో తోటలను పెంచడానికి అధికారులు సిద్ధ చేయడం జరిగినది.ఇప్పుడు ఈ నెలలో సుమారుగా జిల్లా వ్యాప్తంగా 450 ఎకరాలు ఇప్పటికే ప్లాంటేషన్ చేయడం జరిగినది. సంగారెడ్డి జిల్లాలో 2023, 24,25 సంవత్సరంలో నాటిన ఆయిల్ ఫామ్ తోటలకు గెలలు రావడం జరిగింది. ఈ గెలలని మనం సెప్టెంబర్ నుంచి కోతకు సిద్ధం చేయడం జరిగింది. అందుకుగాను మొగుడం పల్లి మండలం గోవింద్ పూర్ దగ్గర గోద్రెజ్ వాళ్ళు కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. న్యాలకల్ మండల్ లో గంగ్వార్ దగ్గర కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నది. నాల్కల్ మండల రైతులు ఆయిల్ గెలలని గంగ్వార్ దగ్గర తీసుకొచ్చి తూకం వేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నది. శుక్రవారం హద్నూర్ గ్రామం లో రవి యొక్క పొలంలో ఆయిల్ ఫామ్ తోటలో ఉద్యన వన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ రైతులకు మీటింగ్ అవగాహన సదస్సు చేయడం జరిగినది. అవగాహన సదస్సులో న్యాల్కల్ మండల ఉద్యాన వన శాఖ అధికారి సిహెచ్ పందరి, జహీరాబాద్ రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ అని ఈ పంట పండించడం వలన రైతులకు చాలా లాభం జరుగుతుంది. ఇప్పుడు ఆయిల్ ఫామ్ గెలకు ఒక టన్నుకు 23,500 రేటు ఉన్నది కాబట్టి చాలామంది రైతులు ముందుకొచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 3500 ఎకరాల్ల ఆయిల్ ఫామ్ పంటను వేయడం జరిగినదని మా మొదటి సంవత్సరంలో వేసిన అంటే మూడు సంవత్సరాల కింద వేసిన 500 ఎకరాలను మనకు సెప్టెంబర్ నుంచి కోతకు రావడం జరుగుతున్నదని తెలిపారు. ఆయిల్ పామ్ పంటను వేసుకోవడం వలన రైతులు ఏ చీకుచింత లేకుండా సంవత్సరానికి లక్ష నుంచి రెండు లక్షల వరకు ఆదాయాన్ని సంపాదించు కోవచ్చుని తెలిపారు. అలాగే ఆయిల్ పంటలులో తీసుకోవలసిన జాగ్రత్తలు వేయవలసిన ఫెర్టిలైజర్స్ వారి పురుగు మందుల గురించి రైతులకు తెలియచేశారు. ఈ పంట ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో వేయడం జరుగుతుందని మన జిల్లాలో కూడా ఈ సంవత్సరం సెప్టెంబర్ నుంచి కొత్తగా రావడం జరుగుతుందని సెప్టెంబర్ నుంచి రైతులు ఆదాయాన్ని కల్లారా చూడగలుగుతారని తెలిపిన. శుక్రవారం హద్నూర్ గ్రామంలో రవి యొక్క ఆయిల్ ఫామ్ పంటల పొలంలో జరిగిన మీటింగ్ ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ పందరి మరియు గోద్రెజ్ యొక్క ప్రతినిధులు కొండలు రావు, నవదీప్ సూర్య తేజ,డ్రిప్ కంపెనీ నుంచి సాయి పటేల్ నవీన్ పాల్గొనడం జరిగింది.

## కళ్యాణ లక్ష్మి - షాదీ ముబారక్ లబ్ధిదారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎక్కడ ?

**పేద కుటుంబాలకు సుమారు 22 వేల కోట్లు బకాయి పడ్డ ప్రభుత్వం**

**ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం**

**పేద కుటుంబాలకు న్యాయం చేయాలి -- పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**




**జహీరాబాద్, జూన్ 26(ప్రజా జ్యోతి న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ప్రస్తుతం ఇస్తున్న ఆర్థిక సహాయంతో పాటు ప్రతి అర్హులైన వధువుకు తులం (10 గ్రాములు) బంగారం కూడా అందజేస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఏహామీ కూడా అమలు చేయకుండ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయడం సరైంది కాదు. డిసెంబర్ 2023 నుండి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు అంచనా. ప్రస్తుతం ఒక్క తులం బంగారం ధర ప్రకారం. ఈ హామీని అమలు చేయడానికి సుమారు 22 వేల కోట్లు అవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50,000 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అంచనా, కేవలం పెండింగ్ నగదు సహాయానికే సుమారు ?500 కోట్లకు పైగా, అదే తులం బంగారం హామీని కలిపితే మొత్తం సుమారు 1,225 కోట్ల వరకు అవుతుంది. జహీరాబాద్ నియోజకవర్గ పరిస్థితికి వస్తే సుమారు 5,000 దరఖాస్తులు నమో దయ్యాయి. వీటికి తులం బంగారం (ప్రస్తుత ధర ప్రకారం) సుమారు ?72.50 కోట్లు అవుతుంది. అందువల్ల తెలంగాణ ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి-షాది ముబారక్ లబ్ధిదారులకు తాము ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే లబ్ధి పొందిన లబ్ధిదారులకు, కొత్త లబ్ధిదారు లకు తులం, (10 గ్రాముల)బంగారం ఇచ్చి మాట నిలబెట్టుకోవాలిని డిమాండ్ చేశారు. పేద కుటుంబాల విశ్వాసాన్ని నిలబెట్టుకో వాలంటే ప్రభుత్వం మాటలు కాదు, వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

## అనుమానమే ఉరితాడైంది

**భర్త, అత్త వేధింపులకు గర్భిణి బలి**



**అల్లాదుర్గం జూన్ 26 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అనుమానం ఆ దంపతుల పాలిట పెనుభూతమైంది. భర్త వేధింపులు భరించలేని భార్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపురం గ్రామంలో శుక్రవారం వెలుగు చూసింది.. వివరాల్లోకెళ్తే బంధువుల, పోలీసుల కథనం ప్రకారం, గడిపెద్దాపూర్ గ్రామానికి చెందిన గాజుల అభిలాష్ కు సుస్మిత( 23) తో ఒకటిన్నర సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కొన్నాళ్ళు గడిచిన తర్వాత భార్యపై అనుమానం పెంచుకున్న భర్త శారీరకంగా, మానసికంగా వేధించేవాడని వారు తెలిపారు. ప్రస్తుతం ఐదు నెలల గర్భవతి అయినా అనుమాన భూతంతో డిఎన్ఏ పరీక్ష చేయించుకోవాలని భర్త, అత్త వేధింపులు ఎక్కువ అవడంతో జీవితంపై విరక్తి చెంది వేధింపులు తాళలేక గురువారం రాత్రి సుస్మిత ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తన కూతురు మృతికి భర్త, అత్త శశిరేఖ కారణమని మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ వివరించారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక మొహర్రం పర్వదినం

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**పటాన్ చెరు లో షర్బత్ పంపిణీ**



**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలకు, గంగా జమున తెహజీబ్ సంస్కృతికి మొహర్రం ప్రతీక అని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం పర్వదినం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకులు షకీల్ ఆధ్వర్యంలో శుక్రవారం పటాన్ చెరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన షర్బత్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..త్యాగ నిరతికి, సహనానికి ప్రతీక మొహర్రం. పీర్ల రూపంలోని అమరవీరుల సంస్మరణం.. అన్ని మతాల ఐక్యతకు సఖ్యతకు చిహ్నం మొహర్రం అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, మిరాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంతరాయం**

**ప్రజలు సహకరించాలని ఏఈ రవీందర్ విజ్ఞప్తి**

**పటాన్‌చెరు,(ప్రజాజ్యోతి) జూన్ 26** విద్యుత్ లైన్ల మరమ్మతు పనుల కారణంగా శనివారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు బొంతపల్లి విద్యుత్ శాఖ ఏఈ రవీందర్ తెలిపారు. గుమ్మడిదల విలేజ్ ఫీడర్ పరిధిలోని ముదిరాజ్ సంఘం, ఎరుకల బస్తీ, చాకలి బస్తీ, రామ్‌నగర్ బస్తీతో పాటు పలు కాలనీలు, సంబంధిత సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే మాంబాపూర్ అగ్రికల్చర్ ఫీడర్ పరిధిలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కు కూడా ఇదే సమయంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. 33 కేవీ విద్యుత్ సరఫరా వ్యవస్థలో నిర్వహణ పనుల కారణంగా నల్లవల్లి, కొత్తపల్లి, నాగిరెడ్డిగూడెం, లక్ష్మపూర్ గ్రామాలతో పాటు ఎంఎస్ఎన్ కంపెనీ, తిరుమల ఆయిల్ పరిశ్రమలు, ఇతర పారిశ్రామిక సర్వీసులకు కూడా ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. విద్యుత్



వినియోగదారులు ఈ తాత్కాలిక అంతరాయాన్ని గమనించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, నిర్వహణ పనులు త్వరితగతిన పూర్తి చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని ఏఈ రవీందర్ తెలిపారు. జిన్నారం లో జిన్నారం మండలంలో ను పలు లక్ష్మీపతి గూడెం కొడకంచి ఇమామ్ నగర్ పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుంది అని ఏఈ తుకారం తెలిపారు.

# బంగారం కోసం మహిళను హత్య చేసిన నిందితుడు అరెస్టు

**రాయికోడ్ జూన్ 26 (ప్రజా జ్యోతి):** రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్యమైన మహిళ హత్య కేసును పోలీసులు వారం రోజుల్లోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. మెడలో ఉన్న బంగారు గుండ్ల దండ కోసమే మహిళను బావిలోకి తోసి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. పోలీసుల వివరాల ప్రకారం. సింగీతం గ్రామానికి చెందిన ఉప్పరి లలిత (53) ఈ నెల 17న అదృశ్యమైంది. దీంతో ఆమె కుమార్తె ప్రభావతి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా 19న మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో 20న సింగీతం గ్రామ శివారులోని శశికాంత్ పాటిల్ వ్యవసాయ బావిలో లలిత మృతదేహం లభ్యమైంది. మృతురాలి మెడలో ఉన్న బంగారు గుండ్ల దండ కనిపించకపోవడంతో బంగారం కోసం హత్య జరిగి ఉండవచ్చనే అనుమానంతో పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా అదే గ్రామానికి చెందిన ముక్కని భాస్కర్ (తండ్రి రాములు) లలిత అదృశ్యమైన రోజు నుంచి గ్రామంలో కనిపించకపోవడంతో అతనిపై అనుమానం వ్యక్తమైంది. జూన్ 26న అతడిని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా బంగారు గుండ్ల దండ కోసం లలితను బావిలోకి తోసి హత్య చేసినట్లు నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద నుంచి




దొంగలించిన బంగారు గుండ్ల దండ మరియు అతని మొబైల్ ఫోన్, టీవీఎస్ ఎక్స్ఎల్--100 ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. రాయికోడ్ పోలీసులు వేగంగా దర్యాప్తు నిర్వహించి కేసును ఛేదించడంతో ఉన్నతాధికారులు, స్థానికులు పోలీసు బృందాన్ని అభినందించారు. ఈ సమావేశంలో జహీరాబాద్ రూరల్ సిఐ హనుమంతు, ఎస్సై చైతన్య కిరణ్, ఎఎస్సై బక్కన్న, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎస్.ఐ.ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 26:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్.ఐ. ఆర్-2026)లో భాగంగా నారాయణఖేడ్ పట్టణ పరిధిలోని 169, 176 పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహిస్తున్న హౌస్ టు హౌస్ సర్వే, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ విధానాన్ని సబ్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సర్వే నిర్వహణ తీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఓటరికి



ఫారమ్ అందేలా చూడడంతో పాటు సర్వే ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని మ్యాపింగ్ వివరాలను కూడా పరిశీలించిన అధికారులు, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు కూడా ఎన్నికల సిబ్బందికి సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో నారాయణఖేడ్ ఇంచార్జీ తహసీల్దార్ రాజు పాటిల్, ఎన్నికల సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నవచైతన్య కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం




**జహీరాబాద్, జూన్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవాన్ని పురస్కరించు కొని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో స్థానిక నవచైతన్య కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును అదనపు జూనియర్ సివిల్ జడ్జి బ్లెస్సి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమ శిక్షణతో, పెద్దలను గౌరవిస్తూ, చక్కగా చదువు కోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, చదువు తోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని, ఈ దశలో మత్తు, మాదకద్రవ్యలకు అలవాటు పడే అవకాశం చాలా ఎక్కువగా ఉందని, ఒకవేళ దురవ్యసనాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని అన్నారు. విద్యార్థులు అందరు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఒకవేళ అలాంటివారు ఎవరైనా మీ పరిసర ప్రాంతాల్లో ఉంటే గనక మా దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియ జేసారు. నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించ డానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో మదకద్రవ్యాల నిరోధక చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, ఉచిత న్యాయసేవా సహాయం పై విద్యార్థులకు తెలియ జేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజెప్పాలని సూచించారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలను కున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, న్యాయ వాదులు గోపాల్, విశ్వనాథ్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్ పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు ఫారమ్‌ల పంపిణీ



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 26:** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ విజయ్ బుజ్జి ఆధ్వర్యంలో బూత్ నంబర్ 169 పరిధిలో ఓటర్లకు గణన ఫారమ్‌ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) అనురాధతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఫారమ్‌లను అందజేశారు. ఓటర్లు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసి నిర్ణీత గడువులోపు సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విజయ్ బుజ్జి మాట్లాడుతూ..ప్రజలు ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని కోరారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉద్యమకారులకు అండగా భారత రాష్ట్ర సమితి

**పార్టీ సీనియర్ నాయకులు నామ రవికిరణ్**

**జహీరాబాద్, జూన్ 26(ప్రజా జ్యోతి న్యూస్)** తెలంగాణ ఉద్యమకారులకు, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వడంలో గతంలో జరిగిన లోపాలను బీఆర్ఎస్ అధిష్టానం ఇప్పుడు సరిదిద్దుకునే పనిలో పడింది. ఇందులో భాగంగా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ 37వ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమ కారులు తులసీదాస్ గుప్తా, రేకుల్లి సుభాష్‌ల నివాసా లకు వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో వీరు చురుగ్గా పాల్గొన్నప్పటికీ, గత ప్రభుత్వ హయాంలో వీరికి సరైన అవకాశాలు, పార్టీలో తగిన గుర్తింపు దక్క లేదనే విషయాన్ని ఈసందర్భంగా చర్చించారు .ఉద్యమకారులను, కార్యకర్తలను గతంలో విస్మరించామని, ఇకపై ఆ తప్పును సరిదిద్దు కుని ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా మని ఇటీవల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం పేర్కొన్న విషయాన్ని నామ రవికిరణ్ వారికి గుర్తుచేశారు. పార్టీ అధిష్టానం వాస్తవా లను గ్రహించి తప్పును గుర్తించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన ప్రతి కార్యకర్తకు,



ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీలో తప్పనిసరిగా సముచిత స్థానం, తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. పార్టీని నమ్ముకున్న అసలైన ఉద్యమకారులను తిరిగి కలుపుకుపోయే దిశగా బీఆర్ఎస్ నాయకులు క్షేత్ర స్థాయిలో అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పెద్ద బాయి మహిపాల్ యాదవ్, నామ స్రవంతి, మాజీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, నియోజకవర్గ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు అగురే శివరాజ్, న్యాయవాది విశ్వనాథ్ స్వామి, వెంకట్ సాగర్, నరేష్ రెడ్డి, విశాల్ తదితరులు పాల్గొన్నారు..

# అక్రమంగా ఇసుక, మొరం తరలింపు

-మొదటిపేజీ తరువాయి




దీంతో వారు వెంటనే రెవెన్యూ, పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారి సమాచారంతో అధికారులు అక్కడికి చేరుకుని అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్న రెండు టిప్పర్లు, జేసీబీని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగరత్నంగౌడ్ మాట్లాడుతూ.. 1141 సర్వేనంబర్‌లో పగలు,రాత్రి తేడాలేకుండా మట్టి, మొరం తవ్వకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా తవ్వకాలు మాత్రం ఆగడంలేదని అన్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడడంతో పాటు పర్యావరణం దెబ్బతింటున్నదని తెలిపారు. జిల్లా అధికారులు ఈవిషయంపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ మట్టి తరలిపుకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ విషయంపై తహసీల్దార్ సాగర్‌మధుకరర్‌రెడ్డిని వివరణ కోరగా, సర్వేనంబర్ 1141లో శు క్రవారం అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లు, జేసీబీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఆర్అండ్‌బీ అధికారులు రోడ్డు నిర్మాణానికి మొరం అవసరం ఉన్నదని తమతో పాటు మైనింగ్‌శాఖకు అనుమతికోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అనుమతి వచ్చిన తర్వాతనే మొరం తరలించాలని చెప్పినప్పటికీ, వారు పనులు ప్రారంభించారని, దీంతో వారిపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎవరైనా సరే సంబంధిత శాఖల అనుమతి లేకుండా మైనింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం పనులకు సైతం తప్పనిసరిగా అన్ని అనుమతులు తీసుకుని పనులు చేపట్టాలన్నారు.

**అధికారుల అండతోనే అక్రమ మైనింగ్**

అందోల్–జోగిపేట మున్సిపల్‌తో పాటు మండల వ్యాప్తంగా అధికారుల అండతో జోరుగా అక్రమ మైనింగ్ కొనసాగుతున్నదని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు నిలువునా పాతరేస్తూ ప్రకృతి సంపదను కొందరు కొల్లగొడుతుంటే, అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. మైనింగ్, రెవెన్యూ నిబంధనలను ఉల్లంఘిస్తూ యథేచ్ఛగా గుట్టలను పిండిచేస్తు సొమ్ముచేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే లేడని పేర్కొన్నారు. విలువైన సహజ సంపద దోపిడీకి గురవుతుంటే అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. పగలు,రాత్రి తేడాలేకుండా జేసీబీలతో తవ్వకాలు జరుగుతున్నా.. పదుల సంఖ్యలో టిప్పర్లు తిరుగుతున్న అధికారులు నిద్రపోతున్నారా..? ఇంటి నిర్మాణం కోసం ఒక ట్రాక్టర్ మట్టి తీసుకు వెళ్లేందుకు ఆంక్షలు పెట్టే అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని చంటి క్రాంతికిరణ్ ప్రకటనలో దుయ్యబట్టారు.

## కల్హేర్.ఖానాపూర్ (కె), బీబీపేట్, మార్డిలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పరిశీలన.. తహసీల్దార్ కే. శివ శ్రీనివాస్



**కల్హే ర్. 26..జూన్. ప్రజా జ్యోతి** కల్హేర్ మండలంలోని ఖానాపూర్ (కె), బీబీపేట్, మార్డి గ్రామాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అధికారులు శు క్రవారం పరిశీలించారు. ఖానాపూర్ (కె) గ్రామంలో తహశీల్దార్ కె. శివ శ్రీనివాస్ ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాలను స్వయంగా అందజేసి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా అధికారులు పక్కాగా సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా బీబీపేట్, మార్డి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు లక్ష్మణ్, సురేశ్ ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. వారు నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఎన్యుమరేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఓటరు జాబితా ప్రక్షాళన కార్యక్రమం పారదర్శకంగా, సమర్థవంతంగా సాగేందుకు ప్రజలు బూత్ స్థాయి అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో బీఎల్‌వో మల్లీశ్వరి. కల్హే ర్ డి.నాగలక్ష్మి పాల్గొన్నారు.

## కల్హేర్‌లో మండలం లోని పలు గ్రామాలలోఉత్సాహంగా పీర్ల సవారీల ఊరేగింపు..

**మొహరం పండుగ సందర్భంగా శాంతిభద్రతులను పర్యవేక్షించిన సబ్ ఇన్స్పెక్టర్. ఏ.రవి గౌడ్**



**కల్హే ర్. 26.జూన్ ప్రజా జ్యోతి** కల్హేర్, శుక్రవారం: కల్హేర్ మండల వ్యాప్తంగా మొహరం పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన పీర్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకుని బెల్లం సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. కల్హేర్, మార్డి, బీబీపేట, ఖానాపూర్ తదితర గ్రామాల్లో మొహరం ఉత్సవాలు ఘనంగా సాగాయి. ఉత్సవాల్లో భాగంగా యువకులు పీర్ల సవారీలను గ్రామ ప్రధాన వీధుల్లో డప్పుల వాయిద్యాల నడుమ ఉత్సాహంగా ఊరేగించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పీర్లను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మొహరం వేడుకలతో మండలంలోని గ్రామాలన్నీ పండుగ వాతావరణాన్ని సంతరించుకోగా, గ్రామ వీధులు భక్తజన సందోహంతో కళకళలాడాయి. పోలీసులు, గ్రామ కమిటీ సభ్యులు శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.